


శనివారం 24 జనవరి 2026 పేజీలు : 10

# మనిషి జీవితం చాలా విలువైంది

- ప్రాణం విలువ వెల కట్టలేనిది
- రోడ్డు భద్రత నియమాలు పాటించండి
- సురక్షితంగా గమ్యం చేరండి.
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- అతివేగం ప్రమాదకరం, హెల్మెంట్ వాడకం ప్రాణాల్ని కాపాడుతుంది.
- ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ల పంపిణీ. చేసిన. ఎమ్మెల్యే.
- రవాణా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం. ప్రజలలో మంచి స్పందన.



**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 23:**

యువత వేగాన్ని నియంత్రించు కోవాలని మనిషి జీవితం చాలా విలువైందని అందులో ప్రాణం విలువ వెల కట్టలేనిదని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆటోనగర్ నుండి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై యువతకు అవగాహన కలిగించే విధంగా అతివేగం ప్రమాదకరం హెల్మెట్ దారుణ మన ప్రాణాల్ని రక్షిస్తుంది. రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం సురక్షితంగా గమ్యాన్ని చేరదాం అనే అనే నినాదాలతో పురవీధులు మారుమోగా యి. రాందాస్ చౌరస్తా ఏరియాలో రోడ్డు భద్రత నియమాలపై. ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ యువత వేగాన్ని నియంత్రించుకోవాలని మనిషి జీవితం చాలా విలువైందని అందులో ప్రాణం విలువ వెలు. కట్టలేనిది అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ ద్విచక్ర వాహనదా రులే ఉన్నారని. వారు నిబంధనలు పాటించకుండా. ప్రయాణం చేయడం వల్ల విలువైన ప్రాణాలు

# ట్రాఫిక్ నిబంధన పాటిద్దాం

## మన ప్రాణాలకు రక్షణ చేసుకుందాం

### రోడ్డు భద్రత అవగాహన సదస్సు లో ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి )**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని మా ఫంక్షన్‌లో సంగారెడ్డి జిల్లా పోలీసులు నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీసిహెచ్ రఘునందన్‌రావు , నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ మా హారతి ముఖ్యమైన అధికారులు పాల్గొన్నారు.



# పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత అవసరం...

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన2026 ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి



**సంగారెడ్డి, జనవరి 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకత అవసరమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు గ్రామంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన2026 ముగింపు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి, వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఆలోచనా విధానం, సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రాథమిక విద్య నుంచి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తూ విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధన పాటిద్దాం మన ప్రాణాలకు రక్షణ చేసుకుందాం











ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధన పాటిద్దాం మన ప్రాణాలకు రక్షణ చేసుకుందాం అని రోడ్డు భద్రత అవగాహన సదస్సు వల్లనైన ఇప్పటి నుండి ఆయన ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ మనమందరం ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, ప్రమాదాలకు మూల కారణం వేగమము, డ్రంక్ అండ్ డ్రైవ్, చిన్నపిల్లలకు బండ్లు ఇవ్వడం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దీన్ని నివారణిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయనితెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే మన ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతాయాని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వాడటం, ఓవర్ స్పీడ్ నివారించడం, మొబైల్ ఫోన్ ఉపయోగం ఆపడం వంటి సాధారణ నియమాలు పాటిస్తే చాలామంది జీవితాలు కాపాడుకోవచ్చు అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ నియమాలు పాటించి అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అరైవ్ అలైవ్ – 2026 అభియాన్ లక్ష్యంగా అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలన్నారు. పోలీస్ శాఖను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కువ నిర్వహించాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఈ రకమైన అవగాహన కార్యక్రమాలతో ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నంలో ముందుండాలని కోరారు. ముఖ్యంగా యువకులు చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నరని, యువకులు మద్యం తాగి వాహనాలు నడపడం మరియు ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వాహనాలు నడపాలని, దీనికి బాధ్యత వహించాల్సింది యువత తల్లిదండ్రులని తెలిపారు. వారు కూడా వారి పిల్లలకు ఇవ్వకుండా వారిని నచ్చా చెప్పాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎవ్వరకూడ మద్యం తాగి మరియు లైసెన్స్ లేని డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి మీ ప్రాణాలకు మరియు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూసుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని, వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి , కంగ్టి సీఐ వెంకటరెడ్డి , నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి , నారాయణఖేడ్ ఎమ్మార్వో, వివిధ ఉన్నత అధికారులు మరియు నియోజకవర్గంలోని సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ యంత్రాంగం, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మనిషి జీవితం చాలా విలువైంది





పోగొట్టుకుంటున్నారన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రవాణా శాఖ ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు సలహాలు ద్వారాప్రమాదాలు కాస్తతగ్గుముఖం పట్టాయని చెప్పారు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణ దగ్గర. ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే హెల్మెట్లు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడుకి హెల్మెట్ తప్పనిసరి అని. చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ద్విచక్ర వాహన ఉన్న ఉద్యోగులకు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని నిబంధనలు తీసుకురావడం జరిగింది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై. ప్రజలు అవగాహన పెంపొందించు కుని. వారి నిండు జీవితాన్ని ప్రమాదాలబారిన పడకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్. నగేష్ ,అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి వెంకటస్వామి. సంబంధిత పోలీస్, యంత్రాంగం పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత అవసరం...



స్కిల్ డెవలప్‌మెంట్‌తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, అలాగే మెరుగైన వైద్య సేవలను సామాన్యులకు ఉచితంగా అందించడం తెలంగాణ ప్రభుత్వ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలు అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు. నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తోందని, నర్సింగ్ విద్యార్థులు విదేశాల్లో సేవలందించేందుకు జపనీస్, జర్మన్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని మంత్రి వివరించారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యాలను పెంపొందించు కోవాలని మంత్రి సూచించారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఐక్యా స్థాయిని పెంచుతాయని అన్నారు. ఈ ప్రదర్శనలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా 'సున్నా'.. భీమా ఊసే లేదు.!

- హామీల అమలులో సర్కారు.. విఫలం
- అన్నదాతలకు అందని.. సాయం
- పంట భీమాపై కేంద్రానికి పంపని నివేదికలు
- రుణమాఫీ అసంపూర్ణం.. అన్నదాతల ఆవేదన
- రైతు రక్షణ సమితి జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్

**నర్సాపూర్ జనవరి 23 (ప్రజాజ్యోతి)**

దేశానికి అన్నం పెట్టే అన్నదాత ఈరోజు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శుక్రవారం తెలంగాణ రైతు రక్షణ సమితి మండిపడింది. రేవంత్ రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా, రైతులకు ఇచ్చిన 'రైతు భరోసా' ముచ్చటే లేదని, రుణమాఫీ కూడా అసంపూర్ణంగా మిగిలిపోయిందని ఆ సంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.

### అప్పుల పాలు చేస్తున్న 'భరోసా' జాప్యం

ప్రతి ఏటా పంట పెట్టుబడికి సకాలంలో అందాల్సిన 'రైతు భరోసా' ఈసారి కూడా రైతులకు అందలేదు. దీంతో అన్నదాతలు విధిలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. "సకాలంలో భరోసా నిధులు వేయకపోవడం వల్ల రైతులు అప్పుల ఊబిలోకి వెళుతున్నారు. రైతు సంక్షేమంపై మాటలే తప్ప, చేతల్లో ప్రభుత్వం శూన్యం" అని చంద్రశేఖర్ విమర్శించారు.

### నష్టపోయిన రైతుకు రూపాయి సాయం లేదు

గడిచిన రెండేళ్లలో అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని, ధాన్యం రంగు మారి రైతులు కోలుకోలేని దెబ్బ తిన్నారు. అధికారులు వచ్చి సర్వేలు చేసినా, నివేదికలు ప్రభుత్వానికి చేరినా, రైతుకు మాత్రం ఒక్క రూపాయి సాయం అందలేదు. పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సరైన నివేదికలు పంపడంలో సమన్వయం వహించడం లేదని, దీనివల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా నిలిచి పోతున్నాయని ఆయన ఆరోపించారు.

### ఫసల్ బీమా ఎక్కడ.?

రాష్ట్రంలో వెంటనే పంట బీమా అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి డిమాండ్ చేసింది. "కేంద్ర ప్రభుత్వ 'ఫసల్ బీమా యోజన'లో పంట భీమాను చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అప్పుడే ప్రకృతి



వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతుకు ఆర్థిక భరోసా లభిస్తుంది. కానీ సర్కారుకు ఆ దిశగా ఆలోచన లేదు" అని చంద్రశేఖర్ దుయ్యబట్టారు.

### ప్రభుత్వం కళ్ళు తెరవాలి

అసంపూర్ణ రుణమాఫీ, అకాల వర్షాల నష్టంపై మొండిచేయి చూపడం, రైతు భరోసాలో జాప్యం.. ఇవన్నీ చూస్తుంటే ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని, పంట నష్టాన్ని భీమా పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హెచ్చరించింది.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీఐటీయూ ధ్వజం
- ఎంపీడీఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేత

**నర్సాపూర్, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఆపరేటర్ జగన్‌కు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను తుంగలో తొక్కుతోందని విమర్శించారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా 'లేబర్ కోడ్'లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు.




### పథకాలను ఎత్తివేసే కుట్ర

వామపక్షాల మద్దతుతో గతంలో అమల్లోకి వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నూతన విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లుల వల్ల రైతులకు, సామాన్యులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 12న జరగబోయే సమ్మెలో కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రయ్య, నర్సింలు, రమేష్, భిక్షపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విద్యా సరస్వతి దేవి జన్మదినోత్సవా వేడుకలు

**జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )**



శ్రీ విద్యా సరస్వతీ దేవి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో గల సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఆలయ నిర్వాహకులు శంకర్ జోషి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పుష్పార్చనాలు, అభిషేకాలు, కుంకుమార్చనలు చేసి భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి పూజలు చేశారు. చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం కావున దేవాలయం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్న ప్రాసనలు తల్లిదండ్రులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో పలువురు మహిళా భక్తులు లలిత సహస్ర నామాలను స్తోత్రం చేశారు.ఇక ఈ ఆలయం పట్టణం నడిబొడ్డున ఉండటంతో పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఇక ఆలయానికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అన్న ప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు.

## జహీరాబాద్ మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలకు సిపిఐ రంగం సిద్ధం

- కార్యకర్తలకు దిశ నిర్దేశం అందించడానికి కార్యకర్తల సమావేశం
- సిపిఐ డివిజన్ కార్యదర్శి కే.నర్సిములు. పిలుపు

**జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )**



పట్టణంలోని మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలకు సిపిఐ రంగం సిద్దమైందని సిపిఐ డివిజన్ కార్యదర్శి కే.నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని కార్యకర్తల కు పిలుపునిచ్చారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు భారత కమ్యూనిస్టు పార్టీ రంగం సిద్ధం మైందని అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని కలిసి వచ్చే పార్టీలతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు. లేదంటే ఒంటరిగానే వెళ్తామని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శ సయ్యద్ జలలొద్దీన్ నిర్ణయం మేరకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కచ్చితంగా పోటీలో నిలుస్తుందని అన్నారు. పేద ప్రజల కోసం కొట్లాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ పేదల ఓట్లతోనే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణ ప్రజలు కూడా ఆలోచించి ఓట్లు వేయాలని ప్రజల పక్షాన నిలిచి ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడే వ్యక్తులను గెలిపించుకోవాలని అన్నారు. ఎన్నికల్లో డబ్బు ఎద జల్లి గెలిచిన తర్వాత ప్రజలను వారి చుట్టూ తిప్పుకుంటూ వారి సమస్యలు పరిష్కరించని నాయకులను ఎన్ను కోకూడదని అన్నారు. ఒక్క సారి అలోచించి ఓటు వెయ్యాలని లేదంటే ఐదు సంవత్సరాలు మనం ఇబ్బందులు ఎదురు కుంటామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి రైతుకూ 'విశిష్ట గుర్తింపు' ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్



**నర్సాపూర్, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ పథకాలు పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా 'విశిష్ట గుర్తింపు సంఖ్య'ను కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామం లో నిర్వహిస్తున్న రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు.. పీఎం కిసాన్, ఫసల్ బీమా యోజన వంటి పథకాల అమలులో ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య కీలకమని తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబరు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు లేదా మీ-సేవ కేంద్రాల్లో అందజేసి నమోదు చేసుకోవాలని సూచించారు. నర్సాపూర్ మండలంలో మొత్తం 18,906 మంది రైతుల కు గాను, ఇప్పటివరకు 9,219 మంది రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవీ సింగ్, ఏడీఏ సంధ్యా రాణి, మండల వ్యవసాయ అధికారిణి దీపిక, టెక్నికల్ ఏఓ యాదగిరి, ఏఈఓ దుర్గా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పరక్రం దినోత్సవం

- మై భారత్ మై నవభారత్ వారి నేతాజీ దినోత్సవ కార్యక్రమం
- యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ పోటీలు
- విద్యార్థులకు యువతకు దేశభక్తి నేతాజీ చరిత్ర అవసరం
- బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి







**రామాయంపేట ప్రజా జ్యోతి 23 జనవరి**

భారతదేశ స్వతంత్ర పోరాటంలో ఎందరో విప్లవ్వులు ప్రాణాలు త్యాగం చేశారని అటువంటి త్యాగదనుల చరిత్ర విద్యార్థులకు యువజనులకు ఎంతైనా అవసరమని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామయంపేట ప్రభుత్వబాలుర పాఠశాల మైదానంలో శుక్రవారం మై భారత్ క్రీడలు మరియు యువజన సర్వీసుల మంత్రులశాఖ ఏర్పాటుచేసిన ప్రముఖ స్వతంత్ర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడలు మరియు నివాళి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర చరిత్రలో సుభాష్ చంద్రబోస్ ఒక లెజెండ్ స్వాతంత్ర యోధుడని అన్నారు ఆయన పోరాటం మరువలేనిది అన్నారు సిద్ధాంతంతో ముందుకు వెళితే నేతాజీ మాత్రం ఓడించి తరిమి కొట్టాలని సాయుధ పోరాటాన్ని చేశారని అన్నారు పాఠశాల ఉపాధ్యాయుడు ఆశయ్య మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టారన్నారు ఆయన పౌరుషం పోరాట స్ఫూర్తి విద్యార్థుల్లో ఉండాలని ఆయన కోరారు కార్యక్రమం నిర్వా హకుడు యువ జ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఉపాధ్యాయురాలు నాగ లక్ష్మి హేమలత యువ జ్యోతి ఫుట్బాల్ క్రీడాకారులు పాఠశాల హాస్టల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామ పంచాయతీలో ఘనంగా 'డ్రై డే-ఫ్రైడే...

- వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి....
- సర్పంచ్ రాజేశ్వరి సుభాష్...

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**



పెద్ద శంకరంపేట్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శుక్రవారం సర్పంచ్ రాజేశ్వరి సుభాష్ ఆధ్వర్యంలో 'డ్రై డే – ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత మరియు ప్రజారోగ్యంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వర సుభాష్ ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ. వర్షాకాలం మరియు మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల దోమలు ప్రబలి డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.నిల్వ ఉన్న పాత నీటిని తొలగించి, ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధత కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమం

- ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య

**జహీరాబాద్, జనవరి 23(ప్రజాజ్యోతి న్యూస్ )**

స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా విశ్వ హిందూ పరిత పరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి మర్పల్లి రామ్ రెడ్డి విచ్చేసి వసంత పంచమి యొక్క విశిష్టత తెలియ జేస్తూ జీవితంలో మొట్ట మొదటిసారి బుడిబుడి అడుగులతో పాఠశాలకు విచ్చేస్తు న్నటువంటి వారికి అక్షర శ్రీకారం చేస్తున్న శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల 16 మందితో ప్రారంభమై నేడు 400 మంది పై చిలుకలు విద్యార్థులు ఉండడం మాణిక్ ప్రభు పాఠశాల సంస్కారం సంస్కృతి ప్రతిభింబిస్తూ విద్యను అందించడం చాలా అభినందనీయమని చెప్పారు. మాఘమాసం పెడుతూనే వచ్చే తొలి పండుగ వసంత పంచమి. వసంత ఋతువు ఆరంభంలో




వచ్చే వసంత పంచమి రోజు చదువుల తల్లి సరస్వతి దేవి ఆరాధన కు శ్రేష్టమైనది. సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగి పోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వ హిస్తారు. వసంత పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యా భ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యా వంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం




కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేస్తూ మాణిక్ ప్రభు పాఠశాల ఇంత ఘనంగా నిర్వయించినటువంటి అక్షరాభ్యాస కార్య క్రమానికి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ నేడు పాఠశాల లో అక్షరాభ్యాస కార్యక్రమానికి సుమారుగా 100 మంది చేత అక్షర శ్రీకర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న చలో కోకాపేట్

-రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజసంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం

-సంగారెడ్డి జిల్లా నుండి వందలాదిగా సంఘ నాయకులు

**సంగారెడ్డి , జనవరి 23, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఈనెల 25న (ఆదివారం) కోకాపేట్‌లో జరిగే రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజసంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారానికి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ లు అందరూ తప్పకుండా హాజరు కాగలని ఈరోజు రాష్ట్ర వీరశైవ లింగాయత్ బలిజ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యన్.శివకుమార్ గారి అధ్యక్షతన విద్యుత్ ఉద్యోగుల సంఘ



కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఆదివారం రోజు ఉదయం ఏడున్నర గంటలకు శ్రీ సంజీవని హనుమాన్ ఆలయం సంగారెడ్డి (భూమయ్య పెట్రోల్ బంక్ ) దగ్గర బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా నుండి వందలాదిమంది సంఘ నాయకులు, సంఘ సభ్యులు తరలి వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం, జిల్లా కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం, క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ జరుగు తుందని అలాగే నూతనంగా ఎన్ను కోబడిన సర్పంచ్ లకు సన్మానం కలదన్నారు . కాబట్టి ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లాలోని వీరశైవలింగాయత్ బంధు మిత్రులందరు హాజరు కాగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలకంటి మాణయ్య, జిల్లా కోశాధికారి జె రాజేశ్వర్ స్వామి , వర్కింగ్ ప్రెసిడెంట్ పి శివకుమార్ ముఖ్య సలహాదారులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్, తుమ్మలపల్లి పృథ్వీరాజ్, డిసిప్లినరీ, ప్రెస్ కమిటీ అధ్యక్షులు యమ్.అశోక్ బాబు, యూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశమే లక్ష్యం సేవే జీవితం యువతలో చైతన్యం నింపిన గొప్ప విప్లవకారుడు: నేతాజీ

- పాఠశాలలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 23**

తూప్రాన్ మండలం కిష్టాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కుంట నర్సింలు ఆధ్వర్యంలో వసంత పంచమి మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చేసిన దేశభక్తి, త్యాగాలు భారత స్వాతంత్ర్య ఉద్యమానికి అమూల్యమైనవని ప్రధానోపాధ్యాయులు నర్సింలు కొనియాడారు. మీరు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే నినాదంతో యువతలో జ్వాల రగిలించిన మహానాయకుడు సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు



విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచి, దేశ సేవ పట్ల అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క హిమ బిందు శ్రీశైలం, ఉపసర్పంచ్ బక్కనగరి రవి, చైర్మన్ పిట్ల సరిత, ఉపాధ్యాయులు మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- కార్మికులకు ఇవ్వాల్సిన సౌకర్యాలు ఇవ్వడం లేదు
- నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు బతికేదెలా
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్
- కోహీర్ ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

**జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ కోహీర్ మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఏడు నెల వరకు వేతనాలు రాక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు ఏరకంగా బతుకుతారని, కనీసం పట్టించుకోకపోవడం సరైనది కాదని తక్షణమే పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ రోజు ఈ సమస్య పరిష్కారానికి ఎంపీడీవో కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీఓ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని కొన్ని గ్రామాల్లో మూడు నెల నుంచి ఏడు నెల వరకు వేతనం




రావలేదని ఇప్పటివరకు కనీసం యూనిఫామ్ ఇవ్వలేదని కార్మికులకు రావాల్సిన సబ్బులు, నూనెలు గ్లౌజులు బెల్లం లాంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ఎంపీడీవో ఎంపీఓ మాట్లాడుతూ వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎక్కడ ఆలస్యం జరిగిందో చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ టి.సురేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ నర్సింలు కోశాధికారి ఖలీల్, సీఐటీయూ నాయకులు మహమ్మద్ అలీ, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ పై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.!

- భారతావని గర్వించిన విప్లవ వీరుడు!
- నేతాజీ.. సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి

**నర్సాపూర్, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

"మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వేచ్ఛను ఇస్తాను" అంటూ గర్జించి, బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను కదిలించిన అపర మన్మథుడు, అచంచల దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. శుక్రవారం ఆయన 129 వ జయంతి. దేశవ్యాప్తంగా 'పరాక్రమ్ దివస్'గా జరుపుకుంటున్న వేళ ఆ మహనీయుని పోరాట పటిమను, త్యాగ నిరతిని భారతావని స్మరించుకుంటోంది.

**ఐసీఎస్ వదిలి.. స్వాతంత్ర్య సమరంలోకి**

ఒరిస్సాలోని కటక్‌లో 1897 జనవరి 23న జన్మించిన సుభాష్ చంద్రబోస్, చిన్నతనం నుంచే విలక్షణమైన ప్రతిభను కనబరిచారు. అప్పట్లో అత్యున్నతమైన ఐసీఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైనప్పటికీ, భారతీయులను బానిసలు గా చూస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం కింద



పనిచేయడానికి ఆయన మనసు అంగీకరించలేదు. తన ఉద్యోగానికి రాజీనామా చేసి దేశ విముక్తి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**సరికొత్త సమర శంఖం - ఆజాద్ హింద్ ఫౌజ్**

మహాత్మా గాంధీతో సిద్ధాంతపరమైన విభేదాలు వచ్చినప్పటికీ, ఆయన పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారు. అహింసతోనే కాకుండా, సాయుధ పోరాటం తోనే బ్రిటీష్ వారిని తరిమికొట్టగలమని నమ్మిన నేతాజీ.. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో విదేశాలకు వెళ్లి 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించారు. భారతీయ ఖైదీలను,



ప్రవాస భారతీయులను ఏకం చేసి బ్రిటిష్ సైన్యంపైకి యుద్ధాన్ని ప్రకటించిన ఆయన సాహసం అద్వితీయం.

**ప్రతి భారతీయుడి గుండెల్లో నేతాజీ**

దేశం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన బోస్ మరణం ఇప్పటికీ ఒక మిస్టరీగానే మిగిలిపోయినప్పటికీ, ఆయన అందించిన స్ఫూర్తి మాత్రం అమరం. నేటి యువతకు ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, దేశభక్తి గొప్ప పాఠాలు. నేతాజీ జయంతి సందర్భంగా విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి, దేశ విముక్తిలో ఆయన పోషించిన పాత్రను నేటికీ గుర్తు చేసుకుంటున్నారు.

# నేతాజీ సేవలు చిరస్మరణీయం పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి

**పెద్ద శంకరంపేట జనవరి 23 (ప్రజాజ్యోతి)**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమయంలో చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి తో పాటు పలువురు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటుచేసిన ఘనత నేతాజీ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. నాయకులు రాజన్ గౌడ్. నరసింహాచారి హరికిషన్ ఆర్



వి ఎస్ సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి ,బాధ్యులు సంగమేశ్వర్ ,చాకలి మైసయ్య, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విలువలు

- స్కౌట్స్ శిక్షణతో విద్యార్థులకు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం
- గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య,



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 23**

వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో వెల్దుర్తి గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, విద్యార్థి దశలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవాభావం, సాహసోపేత దృక్పథం మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, బృంద సహకారం నేర్చుకుంటారని, సమాజ సేవకు ప్రేరణ పొందుతారని వివరించారు.అనంతరం సర్పంచ్ ఆదర్శ్ మాట్లాడుతూ, ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమం పాఠశాలకు రావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఖదీర్, అర్చన, అమూల్య, విజయ్ మోహన్, శైలజ, శ్రీనివాస్ రావు, నవనీత, రాధిక, సునీత, వాణి శ్రీ, పద్మజ, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిటిడిఓ నీలిమ





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 23**

మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం రోజున డిటిడిఓ నీలిమ సందర్శించారు సందర్శనలో భాగంగా పాఠశాల యొక్క రికార్డులను పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడారు అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్ ఉపాధ్యాయులు దుర్గయ్య రాజేశ్వరి మంజుల సత్య గౌడ్ గేమ్సింగ్ పిఈటి పానీల్ కుమార్ ఏఎన్ఎం వెన్నెల పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

– సామూహిక విద్యార్థులకు అక్షరాభ్యాసం..





పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;

పెద్ద శంకరంపేట లో ని శ్రీ సరస్వతి శిశు మందిరంలో శు క్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు విద్యాదేవి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులతో అక్షరా భ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వసంత పంచమి విద్యారంభానికి శుభదినమని చిన్న వయసు లోనే పిల్లలకు విదభ్యాసానికి పునాది వేయడం ద్వారా మంచి భవిష్యత్తు లభిస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,గంగాధర్ సెట్, ,సీతారామరావు దిష్పాండే, మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్, పల్లె పోయిన పున్నయ్య, రాఘవులు డాక్టర్, రవి వర్మ,గాండ్ల సంగమేశ్వర్, మల్లొండ మధు ,శంకర్ గౌడ్, శిశు మందిర్ అధ్యాపక బృందం పాల్గొన్నారు...

## హైదరాబాద్ డిపో బస్సులు సర్వీస్ రోడ్డు నుండి వెళ్లేలా చర్యలు తీసుకోండి.

– డిపో మేనేజర్ కు వినతి

అల్లాదుర్గం జనవరి 23 (ప్రజాజ్యోతి)



అల్లాదుర్గం.. అల్లాదుర్గం నేషనల్ హైవే నుండి కాకుండా హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు సర్వీస్ రోడ్ నుండి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కే. బ్రహ్మం కోరారు. శుక్రవారం హైదరాబాద్ డిపో మేనేజర్ కు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో మాట్లాడుతూ సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం నుండి వివిధ పనులు నిమిత్తం ప్రజలు, ఉద్యోగులు వెళుతుంటారని, పిట్లం– బిచ్కుంద వెళ్లే హైదరాబాద్ 1,2. డిపోకు చెందిన బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్ నుంచి కాకుండా హైవేపై నుండి వెళు న్నాయని డీఎంకు ఫిర్యాదు చేశారు. ఐ బి చౌరస్తా నుండి వట్పల్లి, రేగోడు, తో పాటు అల్లాదుర్గం మండల వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఈ చౌరస్తా నుండి వెళ్తుంటారని హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు ఫ్లైఓవర్ పై నుండి వెళ్తున్నాయని దీంతో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించవలసి వస్తుందని తెలిపారు. వివిధ డిపోలకు చెందిన బస్సులు సర్వీస్ రోడ్ నుండి నడుస్తున్నప్పటికీ, హైదరాబాద్ డిపో బస్సులు ఎక్కువగా ఉన్నాయని ,వెంటనే తగిన చర్యలు తీసుకొని అల్లాదుర్గం తో పాటు, ఐబి చౌరస్తా సర్వీస్ రోడ్డు నుండి హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు నడపాలని డిపో మేనేజర్ కు కోరారు.

## దళిత సర్పంచ్ కు అవమానం, ప్రోటోకాల్ పాటించని వ్యవసాయ శాఖ అధికారులు

జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్



రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా సబ్సిడీ పైన 50% రాయితీతో వ్యవసాయ పనిముట్లను గురువారం మండల కేంద్రం లోని రైతు వేదికలో పంపిణీ చేయడం జరిగింది. ఝూర సంగం గ్రామనికి సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన వినోద బాలరాజ్ ను ఉద్దేశ పూర్వకంగా వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ఆహ్వానించకుండా ప్రోటోకాల్ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రజలకు ప్రాతినిధ్యం వహించని అధికారపార్టీ నాయకు లకు గులాం గిరి చేస్తూ వారికి ప్రాధ్యాన్యం ఇస్తూ వారిచేతుల మీదుగా పని ముట్ల కార్యక్రమాన్ని జరిపి దళిత సర్పంచులు ఉద్దేశపూర్వకంగా అవమాన పరచడం జరిగిందని సర్పంచులకు కావాలని అవమా నించిన వ్యవసాయ శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దళిత నాయకులు అందరూ కలిసి నిరసన తెలిపి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని, జిల్లా కలెక్టర్ దృష్టి కి కూడా తీసుకెళ్తామని అన్నారు. ఈ అవమానానికి కారణమైన మండల వ్యవ సాయ మండల వ్యవసాయ అధికారి వెంకటేశం పై చటపరమైన చర్యలు తీసుకో వలని అన్నారు. అధునిక యుగంలో రాజకీయంగా ఎదుగుతున్న దళిత నాయకు లను కుల కట్టుబటాట్లు అణిచివేత అవమా నాలను ప్రశ్నించే దళిత కుటుంబం చేసిన నేరామా అని ప్రశ్నించారు.ఇట్టి కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నవీన్ మాట్లాడుతూ ఏ శాఖ అధికారులు అయినా దళిత సర్పంచులపై ఇలాగేప్రవర్తిస్తే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో బేడ బుడమ జంగం రాష్ట్ర నాయకులు గోపాల్ వార్డ్ మెంబర్ సంగమేష్ నవీన్ దత్తు రవి పింటూ వంశీ సంగమేష్ తోఫిక్ జావేద్ అజ్జు జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

– సుభాష్ చంద్రబోస్ జన్మదినాన్ని దేశ్ ప్రేమ్ దివస్ గా పాటిద్దాం..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;



పెద్ద శంకరంపేట పట్టణంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆర్ వి ఎస్ అధ్యక్షులు గంగారెడ్డి,విగ్రం రజన్ గౌడ్, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ నెలకొల్పి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ముప్పు తిప్పలు పెట్టాడని. 11 సార్లు ఆంగ్లేయుల చేత జైలులో బంధించ బడ్డప్పటికీ.. పోరాటపటిమను వీడకుండా స్వాతంత్రం ఇచ్చేది కాదు తీసుకునేది అని చెప్పి ఈ దేశం కోసం మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్రం ఇస్తాను అని చెప్పిన సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమ దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని అన్నారు. దేశం కోసం నేతాజీ ఏవిధంగా పనిచేశారో ప్రజల కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పనిచేస్తుందని. సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానం దేశానికి రక్ష అని. జననం తప్ప మరణం లేని ఏకైక వీరుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం




– సమతా పాఠశాలలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు.

కొండాపూర్ ప్రజా జ్యోతి

విద్యకు అధిదేవత అయిన శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులతో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం సమతా స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారుల్లో విద్యా ప్రేమను పెంపొందించాలనే ఉద్దేశం తో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమం



ద్వారా చిన్నారుల విద్యాజీవితానికి శుభారంభం కలగాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు దావల్ రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభి మానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదిం చారు. వసంత పంచమి ప్రాధాన్యతను, విద్య విలువను ఈ సందర్భ ంగా వివరించారు. సమతా స్కూల్ విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధికి ఇలాంటి సాంస్కృతిక, విద్యాపరమైన కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమం ప్రశాంతవాతావరణంలో భక్తిశ్రద్ధలతో విజయవంతంగా ముగిసింది.

# వివిధ హోదాలో ఉన్న పూర్వ విద్యార్థులకు సన్మానం





- విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి.

**అల్లాదుర్గం జనవరి 23 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలు లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని, చదువులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలను ఉదయమే నిద్రలేపి చదువుకునేలా ప్రోత్సహించాలని కోరారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో, ఉన్నత స్థాయిలో స్థిరపడిన కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ను కళాశాల తరుపున ఘనంగా సన్మానించారు. వారు ఎదిగిన సక్సెస్ విషయాలను కళాశాల విద్యార్థులకు వారి మాటలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ నర్సింహారెడ్డి,, శ్యామ్ రావు , రవీందర్ ,శివకుమార్, రవికుమార్, దత్తు, శంకర్, ప్రవీణ్, వివిధ హోదాలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కే బ్రహ్మం, రాయపల్లి వీరప్ప, బాలరాజ్, అనిత, పవిత్ర ,గణేష్, పాండు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట చెరువు కబ్జాపై మాజీ ఎంపీపీ విగ్రశ్రీ శ్రీనివాస్ గౌడ్ ఆరోపణ

- 2 ఎకరాలు 27 గుంటల ప్రభుత్వ చెరువు భూమి కబ్జా...
- తహసీల్దార్, కలెక్టర్‌కు ఇప్పటికే ఫిర్యాదు...
- అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి...

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**

పెద్ద శంకరంపేట గ్రామానికి చెందిన ఎర్రకుంట చెరువును అక్రమంగా కబ్జా చేశారని మాజీ ఎంపీపీ విగ్రం శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. గురువారం తన స్వగృహంలో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. సుమారు 2 ఎకరాలు 27గుంటల ప్రభుత్వ చెరువు భూమిని అక్రమంగా ఆక్రమించారని, ఇది పూర్తిగా ప్రభుత్వ ఆస్తి అని స్పష్టం చేశారు. ఎర్రకుంట చెరువు ఆక్రమణ వల్ల పెద్ద శంకరంపేట్ పట్టణానికి తీరని నష్టం జరుగుతోందని తెలిపారు. చెరువులు గ్రామ జీవనాధారమని, వాటి సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. చెరువుల ఆక్రమణల వల్ల భూగర్భ జలాలు తగ్గి, ప్రజలు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. 256 ,257 సర్వే నెంబర్ భూమి అని చెప్పి 258 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలకు చూపించారని ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి బిల్డింగులు నిర్మించాలని ప్రభుత్వ భూమి ప్రజల కు చెందుతుందని పెద్ద శంకరంపేటలో ఇల్లు లేని వారికి ఈ భూమిని 258 సర్వే నంబర్ కేటాయించి ఇందిరమ్మ ఇల్లుగా పేద ప్రజలకు ఇస్తే బాగుంటుందని ఈ విషయాన్ని ఇప్పటికే తహసీల్దార్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. చెరువు భూమిని వెంటనే రక్షించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. అక్రమాలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జ్ఞాన వసంతానికి ప్రతీక వసంత పంచమి

- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానంద గిరి
- వైభవంగా వసంత పంచమి వేడుకలు
- భక్తిశ్రద్ధలతో రాజశ్యామల నవరాత్రులు

**జహీరాబాద్, జనవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )**

వసంత పంచమి కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా మన జీవితాల్లో జ్ఞాన వసంతాన్ని ఆవిష్కరించే మహత్తర రోజుగా భావించాలని బర్దిపూర్ దత్త గిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్దేశ్వరానంద గిరి మహారాజు పేర్కొన్నారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానం అనే వెలుగును ప్రసాదించేదే ఈ శుభదినమని తెలిపారు. శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. అలాగే దత్తాత్రేయ మందిర నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. వసంత ఋతువు ప్రకృతికి పుష్పాలను ప్రసాదిస్తే,



వసంత పంచమి మన జీవితాలకు సద్గుణాలు, సృజనాత్మకతను అందిస్తుందని వివరించారు. కాగా రాజ శ్యామల దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధ లతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తుల కోసం ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లోవసంత పంచమి సామూహిక అక్షరాభ్యాసం



**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లాశ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి సామూహిక అక్షరాభ్యాస సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొని శ్రీ శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజు వసంత పంచమి విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 70 మంది చిన్నారులకు శ్రీశ్రీశ్రీ సంగ్రామ్ మహారాజు మరియు శ్రీ మలమంచి మోహన్ జోషి చేతులమీదుగా అక్షర స్వీకారం చేయించడం జరిగింది. పాఠశాల ప్రబంధకారిణి ఉపాధ్యక్షులు శ్రీ దారం వీరేశలింగం గారు, కార్యదర్శి శ్రీ డాక్టర్ అర్థం చంద్రశేఖర్, శ్రీ శివరాజ్ , శ్రీ డాక్టర్ వడ్ల రాజయ్య , శ్రీ శ్రీశైలం , విభాగ్ అంకెక్షక్ శ్రీ బంజే వీరప్ప ఆచార్యులు, మాతాజీలు, పోషకులు ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేసిన మొహీద్ పటేల్



**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి)**

జెడ్పీజీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో, సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మొహీద్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ హన్మయ్య, ఉపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ మన్నాన్, మొహమ్మద్ పాషా మియా, ఎం.ఏ. ఫహీమ్, సిరాజుద్దీన్, సమ్రీన్ సుల్తానా,అస్రా బేగం, ఇమ్రాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఐఎం నాయకులు ఎం.ఏ. జబ్బార్, షేక్ అంజద్, చాంద్‌పాషా, మజార్ సాజిద్, మోహ్సిన్, మొయిజ్ ఖాన్, షరీఫ్ ఖురేషీ,అబ్దుల్లా ఉస్మాన్ఇమ్రాన్, అహద్ తదితరులు మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా బగలాముఖి శక్తిపీఠంలో అక్షరాభ్యాసం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 23:**
వసంత పంచమి సందర్భంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని బగలాముఖి శక్తిపీఠం ఆలయంలో అంగన్‌వాడీ శాఖ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై,అంగన్‌వాడీ చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం చేయించారు.విద్యకు తొలి అడుగు వేసే ఈ పవిత్ర సందర్భంలో పిల్లలకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శేరిపల్లి నరేష్, మియ్యడి ముత్యాలు, కోవూరి యాదగిరి,రెడ్డిపల్లి అశోక్,మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామగౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, మియ్యడి సింహం, జోగాని నవీన్ పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ సూపర్వైజర్ సంతోష, టీచర్ నవీన, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, బగలాముఖి శక్తిపీఠం భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు గుర్తింపు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**-సబ్సిడీ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి**



**అందోలు, జనవరి23, (ప్రజాజ్యోతి):**
వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల ప్రారంభోత్సవం సందర్భంగా రైతులు తప్పనిసరిగా రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్ల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు చేసిన రైతులకు సబ్సిడీపై తైవాన్ (స్ప్రేయర్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి రైతులు ఎవరైనా ఉంటే త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి అని, రైతులు పంటల నమోదు సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో కొనుగోలు కేంద్రం వద్ద ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అనంతరం ప్రస్తుత సీజన్ లో సాగు చేస్తున్న శనగ, జొన్న, కుసుమ పంటల యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచులు రవీందర్(వట్పల్లి), లింగారెడ్డి (గొర్రెకల్) , శ్రీనివాస్ (లక్యానాయక్ తండా), సంతోష- ఆంజనేయులు (సాయిపేట), ఉప సర్పంచ్ అహ్మద్ హుస్సేన్, ఎఎంసీ డైరెక్టర్లు దిగంబర రావు, నాగయ్య, పాపయ్య, హబీబుద్దీన్ నాయకులు పత్రి విట్టల్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ పాటిల్, సంగారెడ్డి, సత్యం, గోపాల్ రెడ్డి, శేఖర్, రుక్మోద్దీన్, అశోక్ గౌడ్ లతో పాటు పథకం ద్వారా లబ్ది పొందిన రైతులు యాదయ్య, సుధాకర్, అశోక్, వినయ్, సాలమ్మ, వ్యవసాయ సిబ్బంది ఏఈఓ లు పరిమళ, కల్యాణ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రహదారి మరమ్మత్తులు చేసిన సర్పంచ్ కందేగారి ఆంజనేయులు





**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 23:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో నర్సాపూర్ నుండి గ్రామానికి బస్సు సజావుగా రాకపోకలు సాగేందుకు గ్రామ సర్పంచ్ కందేగారి ఆంజనేయులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.రహదారి ఇరువైపులా విస్తరించిన చెట్ల కొమ్మలు బస్సుల రాకపోకలకు ఆటంకంగా మారడంతో, వాటిని తొలగించే పనులు చేపట్టారు. అలాగే రహదారిపై ఏర్పడిన గుంతల్లో సర్పంచ్ స్వయంగా సొంత నిధులతో మట్టి వేయించి మరమ్మత్తులు చేయించారు. ఈ పనుల వల్ల గ్రామానికి బస్సులు సురక్షితంగా చేరే అవకాశం ఏర్పడిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పచ్చదనంపరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న చెట్లకు సున్నం పూయించడం జరిగింది.దీంతో పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు గ్రామానికి చక్కని రూపు వచ్చింది. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ సర్పంచ్ కందేగారి ఆంజనేయులు,ఉప సర్పంచ్ అల్లం నరసింహులు,వార్డు సభ్యులు బొగ్గుల కుమార్,బాగర్ నవీన్,బొగ్గుల భాస్కర్‌తో పాటు గ్రామ యువకులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,.గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చూపుతున్న ఈ తరహా బాధ్యతాయుత చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వారానికి 5 రోజే లే కల్హేర్ మండలానికి బస్సు సౌకర్యం వయోవృద్ధులకు అసౌకర్యం

**- అది కూడా పాఠశాలలో ఉన్న రోజులలోనే. పాఠశాలలకు సెలవులు ఉంటే బస్సు సున్నా సౌకర్యం**



**కల్హే ర్. 23. జనవరి ప్రజా జ్యోతి**
సంగారెడ్డి జిల్లాలోని మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రం కల్హే ర్ లోని పలు ప్రాంతలో చాలా గ్రామాలకు రవాణా సౌకర్యమైన బస్సు అర్ధరహితంగా నిలిపివేయడం జరిగింది గతంలో మెదక్ డిపో నుంచి నారాయణ ఖేడ్ వరకు బస్సు సౌకర్యం ఉండేది రోజుకు రెండు పర్యాయాలు. అలాగే హైదరాబాద్ డిపో నుంచి నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం అందుకున్న ప్రయాణికులు దగ్గరలో ఉన్న నారాయణఖేడ్ బస్సు డిపో వలన ఎలాంటి లాభం లేదని మొరపెట్టుకున్నారు సమయానికి రాని బస్సులు. కనీసం మండల కేంద్రానికి. రెవిన్యూ పనులు గాని ఆసుపత్రికి గానీ రావాలంటేనే ఒక దినము మొత్తం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దినానికి రెండుసార్లు అయినా సరియైన బస్సు సౌకర్యం కల్పించాలని ఉన్నత అధికారులకు కోరుచున్నారు మండల కేంద్రానికి సరిహద్దు ప్రాంతమే నా కామారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ సిద్దిపేట పలు ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు మరియు రెవెన్యూ సిబ్బంది విద్యుత్ సిబ్బంది తదితరులు వస్తూ ఉంటారు వారికి బస్సు సౌకర్యం లేక మండల కేంద్రానికి రావాలంటేనే ఏదో అండమాన్ జైలుకు వెళ్లినట్లు ఉంటుందని వారికి భావన కలుగుతుంది. నేటికైనా యువ నాయకుడు నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ శెట్కార్ కలగజేసుకుని ఖచ్చితమైన సమయంలో మండల కేంద్రానికి బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కల్హే ర్ మండల కేంద్రానికి చెందిన అన్ని గ్రామాలకు చెందిన వృద్ధులు పెద్దలు విద్యార్థులు వక్తలు విన్నవించుకుంటున్నారు. ఈరోజు నారాయణఖేడ్ ఫోన్ అను ప్రోగ్రాంలో స్థానిక మండలానికి చెందిన వ్యక్తులు మాట్లాడక గతంలో 95 బస్సులు ఉండేవని నేడు 50 ఎత్తు కుదించడం వలన బస్సులు సౌకర్యం అందించలేకపోతున్నామని స్థానిక డిపో మేనేజర్ తెలిపారు ఏది ఏమైనా కచ్చితంగా రెండు పూటలైన వారానికి ఐదు రోజులు కాకుండా ప్రతిరోజు బస్సు సౌకర్యం కలిగించాలని వేడుకుంటున్నారు.

**నారాయణఖేడ్ నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం**

నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రయాణికులు తమ సమస్యలు, బస్సు సౌకర్యాలపై సలహాలను నేరుగా ప్రజలకు సహాయ సహకారాలు అందించి బస్సు సౌకర్యం కల్పించాలని నారాయణఖేడ్ బస్సు డిపో యజమాన్యానికి ప్రజలు వేయినోళ్లతో వేడుకుంటున్నారు.

## నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన వంతెన మట్టి

**- నెలలుగా పట్టించుకోని అధికారులు,ఇబ్బందుల్లో రైతులు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 23:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గంగాయిపల్లి నుంచి తుపాకులపల్లి వెళ్లే మార్గంలో ఉన్న నీటి వంతెన తీవ్రంగా ధ్వంసం అయ్యాయి. వంతెనకు ఇరువైపులా అనుసంధానంగా పోసిన మట్టి ఇటీవల వర్షాల వల్ల నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక పూర్తిగా కొట్టుకు పోయింది. ఈ ఘటన జరిగి కొన్ని నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వంతెన వద్ద మట్టి ధ్వంసం కావడంతో పంట పొలాలకు వెళ్లే రైతులకు రాకపోకలు తీవ్ర ఇబ్బందిగా మారాయి. ముఖ్యంగా ట్రాక్టర్లు,ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో సాగు పనులు ఆలస్యం అవుతూ రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వంతెనలకు అనుసంధానంగా మళ్లీ మట్టి పోసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

# విద్వాన్ సర్వత్ర పూజయేత్ జ్ఞాన సముపార్జనే వసంత పంచమి

**- శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 1008 మహామండలేశ్వర డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్**

**-ఆశ్రమంలో వైభవంగా వసంత పంచమి వేడుకలు**

**-5 రోజుకు చేరుకున్న రాజశ్యామల నవరాత్రుల ఉత్సవం**

**-భక్తులతో, చిన్నారులతో క్రిక్కిరిసిన ఆశ్రమం**

**-సంగారెడ్డి ఆశ్రమ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న పలువురు ప్రముఖులు**

**సంగారెడ్డి , జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

విద్వాన్ సర్వత్ర పూజయేత్" అని జ్ఞాన సముపార్జనే వసంత పంచమికి ప్రతీకాని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ శ్రీ 1008 మహామలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వర ఆనందగిరి మహారాజ్ అన్నారు. సంగారెడ్డి దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో నిర్వహించ బడుతున్న శ్రీరాజశ్యామల దేవి నవరాత్రోత్స వాలు శుక్రవారానికి 5వ రోజుకు చేరుకు న్నాయి. శుక్రవారం వసంత పంచమి కావడం తో ఆశ్రమంలో వైభవంగా వసంత పంచమి వేడుకలు కూడా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం ఉచిత పలకలు,



బలపాలు, నోటుబుక్కులు అప్ప గారు చేతుల మీదుగా నిర్వహిం చారు. ఆశీర్వచన కార్యక్రమంతో పాటు మరకత లింగ పూజ, హోమం, లలితా సహస్రనామ పారాయణం, కుంకు మార్చన, మహా మంగళారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం తో పాటు అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం సంగారెడ్డి ఆశ్రమ నూతన భవన నిర్మాణ కి నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ వసంత పంచమి సరస్వతి మాత పుట్టినరోజు అని ఈరోజు చాలా మంది అక్షరా భ్యాసంలో పాల్గొన్నా రారు. వసంత పంచమి కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా మన జీవితాల్లో జ్ఞాన వసంతాన్ని ఆవిష్కరించే మహత్తర రోజుగా భావించాలన్నారు. అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానం అనే వెలుగును ప్రసాదించేదే ఈ శుభదినమని తెలిపారు. జ్ఞాని ఎక్కడ వెళ్లిన పూజింప బడతాడని, అందుకే ఆ మాట దయ ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకోవాలన్నారు.





వసంత ఋతువు ప్రకృతికి పుష్పాలను ప్రసాదిస్తే, వసంత పంచమి మన జీవితాలకు సద్గుణాలు, సృజనాత్మకతను అందిస్తుందని వివరించారు. కాగా రాజ శ్యామల దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల తో, నిర్విఘ్నంగా కొనసాగుతు న్నాయ న్నారు ఈ కార్యక్రమానికి సంగారెడ్డి పట్టణం తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో భక్తి ప్రభక్తులకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వీరేశం, బసవేశ్వర్, రాజేశ్వర్, అశోక్ బాబు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణను ప్రక్రియను వేగవంతం చేయాలి

**- చెల్లించిన పరిహారం వివరాల పై పూర్తి నివేదిక ఇవ్వాలి**

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 23, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, అలాగే భూములు ఇచ్చిన రైతులకు పరిహార అవార్డులు సకాలంలో చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో టీజీఐఐసీ ఈడీ వీరారెడ్డితో కలిసి టీజీఐఐసీ భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు భూసేకరణ పూర్తైన భూముల రికార్డు మ్యాపులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు చెల్లించిన పరిహారం వివరాలు, ఇంకా



చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీవో రాజేష్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిర్గాపూర్ లో జాతీయ ఓటర్ దినోత్సవం విద్యార్థులతో ప్రతిజ్ఞ

**సిర్గాపూర్ జనవరి 23(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ ఎంఈవో నాగారం శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగారం శ్రీనివాస్ హాజరై, పిల్లలను సమావేశ పరిచి ఓటు హక్కు యొక్క గొప్ప తనాన్ని, ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని, ఓటు ద్వారా శ్రేయో రాజ్య స్థాపన సాధ్యమని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి భారతీయ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.




# సిర్గాపూర్ పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**సిర్గాపూర్ జనవరి 23(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బాల్ శెట్టి అలాగే గ్రామ అధ్యక్షులు జగన్ ఉపాధ్యక్షులు దశరథ్ గౌరవ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ రామచందర్ ఆధ్వర్యంలో గ్రామ నూతన సర్పంచ్ శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్ కి ఇంకా గ్రామ వార్డు మెంబర్లుకు పద్మశాలి సంఘం తరఫున శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు పాటిల్, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, ఎస్బిఐ మేనేజర్ వెంకటేశ్వర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ మార్కండేయ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేని అలాగే మనం కూడా ఒక మార్కండేయ లాగా తయారు కావాలని ప్రతి ఒక్కరూ సంఘానికి కృషి చేయాలని పద్మశాలి సంఘం కష్టపడి పైకి వచ్చిన వారు ఉంటారని వారి కృషి ఎప్పటికీ మర్చిపోలేని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవనరావు పాటిల్, గ్రామ పెద్దలు కళ్యాణ్ రావు, వార్డు మెంబర్లు నరసింహులు, రాజు, ప్రేమ్, లింగం, అబ్దుల్ హుస్సేన్, నాందేవ్, రాజా గౌడ్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల ప్రహరీ టాయిలెట్ల నిర్మాణాలకు కోటి 4 లక్షలు మంజూరు

**- 5 ప్రహరీ లకు 50 లక్షలు, 27 టాయిలెట్లకు 54 లక్షలు**

**- ఎమ్మెల్యే సునీతా రెడ్డికి కృతజ్ఞతలు**

**మెదక్, కొల్చారం : జనవరి 23 (ప్రజాజ్యోతి):**



మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని ఆయా పాఠశాలల ప్రహరీ, టాయిలెట్ బాత్ రూమ్‌ల నిర్మాణానికి గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా స్థానిక శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కోటి 4లక్షల నిధులు మంజూరు చేయించి నట్లు కొల్చారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌశంకర్ గుప్తా, మండల బి.ఆర్.ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు యాభన్నగారి రవితేజ రెడ్డి, శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని కోనాపూర్, రాంపూర్, అంసానిపల్లి, కొంగోడు, పోతిరెడ్డి పల్లి ఐదుపాఠశాలలో ప్రహరీ నిర్మాణాలకు ఒక్కోదానికి గాను 10 లక్షల మొత్తం 50 లక్షలు మంజూరు అయినట్టు అలాగే 18పాఠశాలలో 27 టాయిలెట్స్ నిర్మాణాలకు ఈ విదంగా ఎనగండ్ల 2 టాయిలెట్స్ 4 లక్షలు, దుంపలకుంట ఒకటి 2 లక్షలు,రంగంపేట్ 2 టాయిలెట్స్ 4లక్షలు, తుక్కాపూర్ 1 టాయిలెట్ 2 లక్షలు, వరిగుంతం తండా 1 టాయిలెట్ 2 లక్షలు, కొల్చారం 3 టాయిలెట్స్ 6 లక్షలు,చిన్నా ఘన్ పూర్ 4 టాయిలెట్స్ 8 లక్షలు, అప్పాజీ పల్లి 1 టాయిలెట్ 2 లక్షలు, వెంకటాపూర్ 1 టాయిలెట్ 2 లక్షలు, పోతం శెట్టి పల్లి 3 టాయిలెట్స్ 6 లక్షలు,కిష్టాపూర్ 2 టాయిలెట్స్ 4 లక్షలు, రాంపూర్ 1 టాయిలెట్ 2 లక్షలు, అంసానిపల్లి 2 టాయిలెట్స్ 4 లక్షలు, కొంగోడు 2 టాయిలెట్స్ 4 లక్షలు మొత్తం టాయిలెట్ల నిర్మాణానికి 54 లక్షలు మంజూరు అయ్యాయని నిధులు మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి 23:**

మండల కేంద్రంలోని ప్రముఖ దర్గా హజరత్ షాహిద్ అల్లా ఖాద్రి దర్గా 198 వ ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు .దర్గాను సందర్శించి మత పెద్దలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దర్గా అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి , అల్ ఇండియా జమ్యూతుల్ ముషాయాఖ్ అధ్యక్షులు సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హస్ని హుసేని ఖాద్రి , జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మజార్ , స్థానిక సర్పంచ్ సుధాకర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ ,మాజీ మండల అధ్యక్షులు మాన్ కిషన్ సుబేదార్, ఏఎంసి వైస్ చైర్మన్ సత్యనారాయణ , ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి , ఉప సర్పంచ్ శంకరయ్య , ఆయా గ్రామాల సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , కార్యకర్తలు , మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపూర్ సర్పంచ్ శశికళ తుకారం అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ...

**కల్హే ర్. 23. జనవరి ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని కృష్ణాపూర్ గ్రామంలో వసంత పంచమి పురస్కరించుకొనిశశికళ తుకారం మరియు. ఉప సర్పంచ్ దస్తవ్వ( లక్ష్మి) రమేష్ గారి ఆధ్వర్యంలో అంగన్ వాడి స్కూల్. లక్ష్మి ), మరియు అంగన్ వాడి స్కూల్ మానెమ్మ )గారీ పాఠశాలలో పిల్లలకు యూనిఫామ్స్ పంపిని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు అరవింద్. విట్టల్, సాయిలు, శ్రీనివాస్, ప్రవీన్, అరవింద్, నారాయణ,వెంకయ్య, గుల బాలయ్య, వెంకటేశం, మహేందర్ ఇతర నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలో వసంత పంచమి ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 23**

వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్థానికుడు, కొంపల్లి మనీ మొబైల్ యజమాని కట్టెల రమేష్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా విద్య, జ్ఞానానికి ప్రతీక అయిన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కట్టెల రమేష్ మాట్లాడుతూ, వసంత పంచమి కొత్త ఆరంభాలకు ప్రతీకగా నిలిచి విద్యార్థుల్లో జ్ఞానవి కాసం, సద్బుద్ధి, సృజనాత్మకత పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తు ందని అన్నారు. సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు చదువులో రాణించి ఉజ్వల భవిష్యత్తు

# సిర్గాపూర్ శ్రీ వేద, జై వివేకానంద పాఠశాల విద్యార్థులకు అక్షర అభ్యాసం





**సిర్గాపూర్ జనవరి 23(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ వేదా, జై వివేకానంద పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై వివేకానంద, శ్రీ వేద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, అఖిల్ విద్యార్థులందరితో అక్షరాభ్యాసం చేయించారు. చదువుల తల్లి దీవెనలతో అందరూ బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవించారు. అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో పండితుల మంత్రోచ్చారణల మధ్య చిన్నారుల పలకపై ఓం, అ, ఆ అక్షరాలు వ్రాస్తూ విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. దేవాలయ ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ, అక్షరాభ్యాసం పిల్లల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన తొలి అడుగు అని, దేవాలయంలో ప్రారంభించడం ఎంతో శుభ ప్రదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సంజీవ్ రావ్ పాటిల్, సంగ్యం రవీందర్ పాటిల్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 23:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో రేపు (24 జనవరి 2026, శనివారం) జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిఎంఆర్ హాస్పిటల్ కండ్లకోయ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై పలు సాధారణ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు, అవసరమైన సూచనలు అందించనున్నారు. ముఖ్యంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు,స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే ఈ విషయాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా తెలియజేసి, మరింత మంది ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా సహకరించాలని హనుమాన్ నగర్ పాఠశాల సిబ్బంది కోరారు.




# దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా నేతాజీ

**- మేల్లూరు గ్రామంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు**

**- మేల్లూరు గ్రామ సర్పంచ్ రంగారెడ్డి**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 23**



వెల్దుర్తి మండలం మేల్లూరు గ్రామంలో స్థానిక సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా బ్రిటిష్ పాలనకు గట్టి సవాల్ విసిరిన నేతాజీ ధైర్యం, త్యాగం, నాయకత్వం భారతీయులందరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన నినాదం నేటికీ యువతలో దేశభక్తి భావాలను రగిలిస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడిగా నేతాజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.